ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07.11.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నేషనల్ సాంగ్ - వందేమాతరం గీత రచన చేసి 150 సంవత్సరాలయిన సందర్భంగా ఏడాది పాటు జరిగే స్మారక ఉత్సవాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.
2. నిన్న జరిగిన బీహార్ శాసనసభ మొదటి దశ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 64.66 శాతం పోలింగ్ నమోదైంది.
3. శాస్త్ర సాంకేతిక, అంతరిక్ష పరిశోధనలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు భారత్ - లక్సెంబర్గ్ లు – పునరుద్ఘాటించాయి.
4. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు అస్సాంలో పర్యటిస్తారు.

-------------------------------

**MORN. PM VANDE MATARAM**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో జాతీయ గీతం "వందేమాతరం" గీతాలాపన ప్రారంభమై 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా జరిగే స్మారక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన ఒక స్మారక స్టాంపు, నాణేన్ని కూడా విడుదల చేస్తారు. ప్రతి భారతీయుడికి ఈ రోజు ఒక చిరస్మరణీయమైన దినమని వందేమాతరం తరతరాలకు స్ఫూర్తినిచ్చే, ఉత్తేజకరమైన పిలుపుగా ప్రధానమంత్రి మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో "వందేమాతరం" పూర్తి గీతాన్ని బహిరంగ ప్రదేశాలలో సామూహికంగా పాడతారు. వందేమాతరం 1875 నవంబర్ 7న అక్షయ నవమి నాడు బంకించంద్ర ఛటర్జీ వ్రాశారు. ఇది మొదటగా తన నవల

ఆనందమఠంలో భాగంగా సాహిత్య పత్రిక బంగదర్శన్‌లో ప్రచురించబడింది. శ్రేయస్సు, దైవత్వానికి చిహ్నంగా మాతృభూమిని ఆవాహన చేస్తూ ఈ పాట జాతి గర్వించదగిన, ఐక్యతకు శాశ్వత చిహ్నంగా మారింది.

**NSD**

------------------------

**BIHAR-POLLING**

నిన్న ముగిసిన బీహార్ శాసనసభ ఎన్నికల మొదటి దశలో రికార్డు స్థాయిలో 64.66 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1,314 మంది అభ్యర్థుల ఎన్నికల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఈ దశలో బరిలో ఉన్న ప్రముఖుల్లో బీజేపీ నాయకులు, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి వర్గంలోని 16 మంది మంత్రులతో సహా ఆర్జేడీ నాయకుడు, మహాఘటబంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి ప్రసాద్ యాదవ్ ఉన్నారు. కొన్ని చెదురుమదురు సంఘటనలు మినహా, పోలింగ్ చాలావరకు ప్రశాంతంగా జరిగింది. లఖిసరాయ్ జిల్లాలో, కొంతమంది దుండగులు ఉప ముఖ్యమంత్రి, బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌పై దాడి చేశారు. ఈ సంఘటనను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించి, ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ వినయ్ కుమార్‌ను ఆదేశించింది. ఎన్నికల కమిషన్ కు చెందిన అంతర్జాతీయ ఎన్నికల సందర్శకుల కార్యక్రమం కింద - ఆరు దేశాల ప్రతినిధులు పాట్నా, ముజఫర్‌పూర్, వైశాలి, నలంద నియోజకవర్గాలను సందర్శించి, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. స్వేచ్ఛగా, న్యాయంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలను అభినందించారు.

**NSD**

------------------------

**MANOHAR LAL- NHPC**

కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ నిన్న న్యూఢిల్లీలో నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (NHPC) స్వర్ణోత్సవాల సందర్భంగా ఒక స్మారక నాణెన్ని విడుదల చేశారు. NHPC కామిక్ బుక్ - చోటా భీమ్ ఔర్ బడా బంధ్‌ను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ఇది అందరికీ జలశక్తి ప్రాముఖ్యత ప్రయోజనాల గురించి

తెలియజేయడానికి రూపొందించబడిందని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా, NHPC అత్యంత సవాలుతో కూడిన కొన్ని భూభాగాలలో కీలకమైన జలవిద్యుత్ ప్రాజెక్టులను అమలు చేసిందని, అలాగే సౌర, పవన గ్రీన్ హైడ్రోజన్‌లోకి వైవిధ్యభరితంగా మారుతూ, 100 శాతం గ్రీన్ ఎనర్జీ కంపెనీగా దాని హోదాను బలోపేతం చేసిందని విద్యుత్ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

-------------------------

**MORN. JITENDRA- LUXEMBOURG**

శాస్త్ర సాంకేతిక, అంతరిక్ష పరిశోధనలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు భారత్ - లక్సెంబర్గ్ లు – పునరుద్ఘాటించాయి. న్యూఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, లక్సెంబర్గ్ గ్రాండ్ డచీ రాయబారి - క్రిస్టియన్ బీవర్ - యూరోపియన్ మార్కెట్లలో భారతీయ అంతరిక్ష స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి మార్గాలపై చర్చించారు. సైబర్ భద్రత, క్వాంటం టెక్నాలజీలు, కృత్రిమ మేధస్సు వంటి ఆవిష్కరణ- రంగాలలో ఉమ్మడి చర్యలు చేపట్టడంలోఈ సమావేశం దృష్టి సారించిందని శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా శాస్త్రీయ ప్రచురణలు, స్టార్టప్ కార్యకలాపాలలో దేశం మొదటి మూడు స్థానాల్లో నిలిచింది. చంద్రయాన్-3 మిషన్ - భారత్ ను అంతరిక్ష పరిశోధనలకు శక్తివంతమైన కేంద్రంగా నిలిపిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. PSLV రాకెట్‌పై రెండు లక్సెంబర్గ్ ఉపగ్రహాలను ప్రయోగించామని కూడా మంత్రి చెప్పారు.

**NSD**

-------------------------

**REV MEA-BRIEFING**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంగోలా, బోట్స్వానా దేశాల్లో ఆరు రోజుల పర్యటనకు రేపు బయలుదేరి వెళతారు. ఈ దేశాల్లో రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి పర్యటన వివరాలను తెలియజేస్తూ విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుధాకర్ దలేలా – రాష్ట్రపతి రేపటి నుంచి ఈ నెల 11 వరకు అంగోలాలో పర్యటిస్తారని, అంగోలా అధ్యక్షులుతో, ద్వైపాక్షిక

చర్చలు జరుపుతారని తెలిపారు. ఈ నెల 11న అంగోలా 50వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలకు హాజరవుతారని అంగోలా పార్లమెంటులో కూడా ప్రసంగిస్తారని చెప్పారు.

**(S/B SECRETARY)**

రెండవ దశలో ఈ నెల 11 నుండి 13 వరకు బోట్స్వానాలో పర్యటిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా బోట్స్వానా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తారు. రాష్ట్రపతి ఆ దేశ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తారు.

**NSD**

-------------------------

**ASSAM-SITHARAMAN**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు అస్సాంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా మంత్రి గౌహతిలో రెండు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు, రాష్ట్ర విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేస్తారు. అత్యాధునిక నదీ టెర్మినల్ అయిన గౌహతి గేట్‌వే టెర్మినల్, గౌహతి నదీతీర ప్రాజెక్టును ప్రారంభిస్తారు. మోరిగావ్ జిల్లాలోని జాగిరోడ్ సెమీకండక్టర్ ప్లాంట్ సైట్‌ను సందర్శిస్తారు. రేపు సీతారామన్ బిశ్వనాథ్ జిల్లా, గోహ్‌పూర్‌లోని భోలాగురి టీ ఎస్టేట్‌లో - స్వాహిద్ కనక్లతా బారువా స్టేట్ యూనివర్శిటీకి శంకుస్థాపన చేస్తారు.

**NSD**

-------------------------

**Ram Mohan Naidu**

దేశాన్ని సుస్థిర విమాన ఇంధనం (SAF) ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడానికి కేంద్రం బలమైన విధానంపై కృషి చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియా-SAF సదస్సులో రామ్మోహన్ నాయడు ప్రసంగిస్తూ.. ఫీడ్‌స్టాక్ లభ్యత, ఉత్పత్తి సౌకర్యాల కారణంగా మన దేశం ఇతర దేశాల కంటే ముందంజలో ఉందని అన్నారు.

**BYTE Ram Mohan Naidu**

**NSD**

------------------------

**TRIPTI MP-I 07.11.2025**
**MORN. JITENDRA- LUXEMBOURG**

India and Luxembourg have reaffirmed commitment to deepen cooperation in science, technology, and space exploration. In a meeting in New Delhi, Science and Technology Minister Dr Jitendra Singh and Ambassador of the Grand Duchy of Luxembourg, Christian Biever explored avenues to promote Indian Space Start Ups in European Markets. The Ministry of Science and Technology said, the meeting focused on advancing joint initiatives in innovation-driven sectors such as cyber security, quantum technologies, and artificial intelligence.

Dr Singh underscored India's emergence as a global leader in science and innovation, with the country ranking among the top three in scientific publications and startup activity worldwide. He said, Chandrayaan-3 mission positioned India as a vibrant hub for space manufacturing and research. Highlighting the active participation between India and Luxembourg, Dr Jitendra Singh said, two Luxembourg satellites were launched on the PSLV rocket.

**<><> CB/0509**

**S N DAS::SUSHMA NP-I 06.11.2025**
**MANOHAR LAL- NHPC**

Union Power Minister Manohar Lal today released a Commemorative Coin to celebrate the Golden Jubilee of National Hydroelectric Power Corporation (NHPC) in New Delhi. Addressing the occasion, Mr Lal said that this Commemorative Coin honours its remarkable journey of resilience, innovation and service to the nation. Meanwhile, the Minister also released an NHPC's Comic Book Chhota Bheem aur Bada Bandh, saying that it has been created to convey the message of the importance and benefits of hydropower to everyone.

The Power Ministry informed that over the past five decades, NHPC has executed landmark hydropower projects in some of the most challenging terrains, while also diversifying into solar, wind and green hydrogen, reinforcing its status as a 100 per cent Green Energy Company.

**<><>ADITYA/ARZOO/2130 HRS**

**TRIPTI** **MP-I** **07.11.2025**

## BIHAR-POLLING

A record turnout of 64.66 per cent has been recorded in the first phase of the Bihar Legislative Assembly elections concluded yesterday. The electoral fate of a total of 1,314 candidates has been sealed in the EVMs. Prominent leaders who were in the fray in this phase include BJP leaders and Deputy Chief Ministers Samrat Choudhary and Vijay Kumar Sinha, 16 Ministers of Nitish Kumar cabinet and RJD leader and Mahagathbandhan's Chief Ministerial Candidate Tesajvi Prasad Yadav.

Barring a few sporadic incidents, polling was by and large peaceful. In Lakhisarai district, some miscreants attacked the convoy of Deputy Chief Minister and BJP candidate Vijay Kumar Sinha near a polling booth. The Election Commission has taken the incident seriously and directed the DGP, Vinay Kumar, to take strict action against those involved.

Delegates from six countries visited poll-bound constituencies in Patna, Muzaffarpur, Vaishali, and Nalanda under the International Election Visitor Programme of the Election Commission. They observed the polling process and appreciated the initiatives taken by the Election Commission to ensure free, fair, and transparent elections.

**CB/ 0452**

**TRIPTI** **MP-I** **07.11.2025**

## MORN. PM VANDE MATARAM

Prime Minister Narendra Modi will inaugurate the year-long commemoration of 150 years of the National Song "Vande Mataram" in New Delhi today. He will also release a Commemorative Stamp and Coin on the occasion.

In a social media post, Prime Minister Modi said, the day marks a momentous occasion for every Indian and described Vande Mataram as a stirring call that has inspired generations and kindled an enduring spirit of patriotism across the country.

The celebrations will feature mass singing of the full version of "Vande Mataram" across public places, with enthusiastic participation from people of all sections of society. Vande Mataram was written by Bankimchandra Chatterji on Akshaya Navami, November 7 in 1875. It was first published in the literary journal Bangadarshan as part of his novel

Anandamath. Invoking the Motherland as a symbol of strength, prosperity, and divinity the song became an enduring emblem of India’s unity and national pride.

**<<>> CB/ 0520**

**PARAS:HC EP-I**
**06.11.2025**
**ASSAM-SITHARAMAN**

Union Finance Minister Nirmala Sitharaman will visit Assam tomorrow. During her two-day long visit, the Union Finance Minister will inaugurate two major projects in Guwahati and lay the foundation stone of a state university. In Guwahati, the Union Minister will inaugurate the Guwahati Gateway Terminal, a state-of-the-art river terminal, and the Guwahati riverfront project and will also visit the Jagiroad Semiconductor plant site in Morigaon district. On Saturday, Sitharaman will lay the foundation stone of Swahid Kanaklata Barua State University at Bholaguri tea estate in Gohpur in Biswanath district.

**<><>Aminul/GUWAHATI/MAIL/2107 HRS**

**PARAS EP-I**
**06.11.2025**
**REV MEA-BRIEFING**

President Droupadi Murmu will embark on a six day visit to Angola and Botswana from 8th of this month. **This will be the first visit by any Indian Head of State to these countries. Briefing media in New Delhi this evening, Secretary (ER), Ministry of External Affairs, Sudhakar Dalela informed that in the first leg of her tour, President Murmu will be visiting Angola from 8th to 11th November. President Murmu will be holding bilateral talks with her counterpart and attend 50th anniversary celebrations of Angola's Independence on 11th November. She will also address the Angolan Parliament. Mr Dalela said, India and Angola are celebrating the 40th anniversary of the establishment of diplomatic relations this year. He added that India has a vibrant energy partnership with Angola and President of Angola is currently the Chairperson of the African Union.**

**(S/B SECRETARY ER)**

**Secretary (ER) said that on the second leg of her visit, President Murmu will be visiting Botswana from 11th to 13th November. She will hold bilateral talks with President of Botswana and discuss and explore new avenues for enhancing bilateral cooperation. The President will also address the National Assembly and visit sites of cultural and historical importance.**

**(S/B SECRETARY ER)**

**Our correspondent reports that India's engagement with Africa has been growing across all key pillars from political to trade and economic to development partnership and people to people connections. There have been numerous high level political developments at the level of Head of State, Head of Government, Vice President, External Affairs Minister. These engagements have allowed the deepening of cooperation with the African region across sectors. India's engagement with Africa is guided by principles outlined by Prime Minister Narendra Modi in 2018 while addressing the Parliament of Uganda. India's diplomatic footprint has expanded significantly in the recent years with the opening of 17 new Missions in Africa. India's growing engagement with the African continent is also in consonance with government's priority for strengthening partnership with countries in the Global South. Trade with African region is reaching almost 100 billion dollars.**

**<><>SUPARNA/PALLAVI/2048 HRS**